## ఒ రే....! ఓ బి త్తి లీ ...

పిల్లకాయ లిద్దరు ఒక చోట కూర్చుని, "వారే, ఇదేం ఖర్మంరా. బజార్లో కెళ్ళి బెల్లం యడిగితే బెల్లం లేదంట, పంచదార యడిగితే పంచదార లేదంట! మఱి మనం చావవలసిందే?" యని అనుకుంటూ యున్నారు.

పిల్లాళ్ళల్లో కూడా ఈ అసంతృప్తి, ఆకలితీఱమి, ఆర్థిక పరిక్లిష్ట పరిస్థితిని గురించిన ఆందోళన, ఆర్తనాదం, నే వినడం ఇదే మొదటిసారి! బియ్యం లేవన్నా, ఉప్పులేదన్నా, కొబ్బరి నూనె లేదన్నా, ఎల్లాగో వోలాగు సర్దుకుపోయేవారు. మఱి ఉం ఉ! మధురం మానలేరు ఈ కుఱ్ఱకుంకలు!" అని చాలా జాలిపడ్డాను.

ఎందుకు? సుజలాం సుఫలాం సస్యశ్యామలాం:" తియ్యని తేనెగూన మన మాతృదేశం "అని యనుకోవడం? ఎటువంటి దేశంలో పుట్టారు వీళ్ళు ఈ కుఱ్ఱవాళ్ళు. "వీళ్ళ నోటా శనే? ఇలాంటి ఎటామొటీ మాట వచ్చాక ఏం ప్రసిద్ధి? ఏం ప్రఖ్యాతి?"

ఇలాగ్గా నాలో నేను మహాసమస్యగా అధునాతన ఆహార సామగ్రీ సమగ్ర జరుపుతూ వుంటే ఆ పిల్లకాయల్లో వొకడు "వారే వెంకట్రాయుడూ వో బిత్తిలీ చేస్తే దొరుకుద్దిరా— బ్లాక్‌మార్కెట్లు-లో-బెల్లం" అన్నాడు.

వెంకట్రాయుడు వెంటనే "ఏమిటా బిత్తిలీ?" యని అడిగాడు, నేను పొంచుండి వినసాగాను.

వెంకట్రాయుడుతో చెబుతున్నాడు స్నేహితుడు : "ఏమీ లేదు, వీశెడు బెల్లంతో ఏబులం బెల్లప్పండుకూడా కొనుక్కొంటే ఎంత బెల్లం కావలిస్తే అంతబెల్లం ఇస్తాట్ట షాహుకారు."

"బెల్లప్పండు ! బెల్లప్పండు ! అంటూ ఊఁ ఇదయ్యాడు వెంకట్రాయుడు.

నేనూ ఇదయ్యాను ! ఎంచేతా యంటే పెద్దాళ్ళ కృషి అయినా, ఎలాగో వోలాగు, తిను-తినుబండారపు సరుకు ఇంట్లో పడేసుకోవలసిందేగా ! వీశెడు బెల్లం చేకూడేటప్పుడు కూడా మరే పదార్థం కొన్నా కూడికే, అసలు ఒక అణావో బేడవో అదనంగా రొక్కం పారేస్తే మఱీ కూడిక," యని అనుకుంటూ ఆ పిల్లకాయల వెనకాలే, లోగడ ఏలా ప్రచ్ఛన్నంగా వున్నానో ఆ ప్రచ్ఛన్న మార్గాన్నే వుండి నడచి షాహుకారిగ్గాని, పిల్ల వాళ్ళగ్గాని, కనబడకుండా కొట్టుదగ్గరసాలో నిలబడ్డాను సంగ తేమిటో తెలిసికొందామని.

వెంకట్రాయుడు వీశెడు బెల్లం ఇమ్మన్నాడు. అని కంట్రోల్ ధర రు 0-10-0 లు చేతబెట్టాడు. దీనితోబాటు ఏబులం బెల్లప్పండుకూడా రు 0-5-0 ల ఖరీద్ది కొనుక్కోవాలి" అన్నాడు షాహుకారు.

ఈ బెల్లప్పండు అన్నాది అప్పటికప్పుడే కట్టి పడేసి వున్నాయి ఏబులం ఏబులం తూకంగా—ఆవఱకు ఎన్నివీశెల బెల్లంమీద ఎన్ని ఏబులాల బెల్లప్పండు పొట్లాలు ఖర్చు అయ్యాయో ఆ షాహుకారుకు !

వెంకట్రాయుడు బెల్లప్పండు పొట్లమూ తోడనే కొన్నాడు, బెల్లంమీద ప్రేమకొద్దీ ! కొనకపోతే బెల్లం అమ్మడుగా షాహుకారు !

పొట్లం విప్పకుండానే పొట్లంవంక చూడకుండానే పట్టుకున్నాడు వెంకట్రాయుడు. విప్పితే స్నేహితుడు కాజేస్తాడేమో ఆ కాస్త పండూను ?

రెండోవాణ్ణి అడిగాడు షాహుకారు "నీక్కావాలా అబ్బాయీ?" అని. "నాకు అక్కఱలేదు."—అన్నాడు వాడు.

అప్పుడు నేను షాహుకారు ఎదరపడి "ఓయీ! ఇవ్వవోయి! నాక్కావాలి! ఒక వీశె బెల్లం ఒక ఏబులం బెల్లప్పండూను. "అయినా చూణ్ణియ్యి" అన్నాను అనడంతోనే షాహుకారుకు ఏం చేయడానికీ తోచలేదు. లేదంటాడా బెల్లం? చూపిస్తాడా సరుకు ?

"చూచుకోండి దేని నాణెం దాందే, పండు పండే, బెల్లం బెల్లమే! మానోళ్ళ మాటలల్లా కలోసివచ్చేస్తాయి! రేగుపుత్తికీ రేగుపండుకూ ఎంత సంబంధముందో అంతే సంబంధం ఇక్కడాను. బాగుంటేనే పుచ్చుకోండి పండు." అంటూ బొంగురు గొంతుకు లేవనెత్తి పొట్లం ఒకటి నాచేత బెట్టాడు.

విప్పిచూస్తినిగందా పొట్లంనిండా పురుగులూ పుచ్చుఖరూరప్పండూను!

కుఱ్ఱవాళ్ళచేత వాళ్ళు కొన్న పాడు సరుకు తిరిగి వాపసు చేయించి అణా తక్కువ రూపాయ కాకుండా షాహుకారుచేత యతడు చేసిన పనికి యతనిచేత రూపాయ పూర్తిగా వాళ్ళకు తిరిగి ఇప్పించివేదామని తలపోశాను.

ఏరీ వాళ్ళు? అంతలోనే వెళ్ళిపోయినారు పరుగెత్తుకుంటూ—బెల్లం వీశె, బెల్లప్పండు ఏబులం తింటూ గింజలూసుకుంటూ. "షాహుకారూ! మళ్ళెప్పుడూ ఇలాంటి సరుకు అమ్మి

పిల్లల్ని మోసంచేయకు" యని అతని ముఖం చూశాను పోనీ రూపాయ ముఖంగానైనా మారతాడేమో అని, లేందే.

"గింజలుమాత్రం సరుకు్కాదటండీ? ఈ రోజుల్లో పిల్లలాడుకునే చింతగింజలకు ధరుంది. జేగురు పురుగు మూగి కూకునే కుంకుడిక్కల కెక్కళ్ళని గిరాకీని! ఖర్జూరపువిత్తులు మాత్రం సామాన్యపువా? పిల్ల లూసారో మఱీ విరివిగా బయల్దేరతాయి మొక్కలు అయిన చోట కానిచోట, కరువుదీఱ చెప్పన్న దేశాల, ఒక మేక హిమాచలంమీద కేత్తేస్తుంది. ఒక కాకి హిందూమహాసముద్రంలో మునగేస్తుంది. ఒక గద్ద సహారాలో ఒగ్గేసొస్తుంది. పుచ్చుఖర్జూరం మాత్రం ఆవల పారేస్తే అప్రయోజన మనుకున్నారా" అన్నాడు బలే ముదలకింపుగా.

ఎండుపొట్టి మిరపకాయ వొకటి తక్కెడ దగ్గఱ నేలపడి వుంటే పయికెత్తి, ఇంకా అన్నాడు "ఇలాంటి మిర్చి బజార్లోంచి మఱేకొట్టు మీదైనా తేండి. చూస్తాను. ఇది మొన్నను ఎగ్జిబిషన్‌లో పతకం అందుకొన్న బాపతుది!" అంటూ.

మఱి మాటకు మాట తెగులు తప్ప ఈ రోజుల్లో నీతి లేదు నియతి లేదు." అని నా దారిని నే వెళ్ళిపోయాను.

నాకు అక్కఱలేదు బెల్లప్పండు నేతీసికెళ్ళేనా మా అమ్మమ్మ కరుస్తుంది. "మనింటిదగ్గఱ లేదట్రా బెల్లప్పండు" అని. మా అమ్మమ్మ మా బుల్లితమ్ముణ్ణి అస్తమానం బెల్లప్పండు అంటూనే ముద్దెట్టుకొంటూంది. నాకొద్దు బెల్లప్పండు ఏబులం వద్దు పంపువద్దు" అన్నాడు వాడు.

దాంతో నేను నవ్వు ఆపుకోలేక షాహుకారి ఎదరపడి—
"ఓయీ! ఇవ్వవోయి! నాక్కావాలి.—

.... .... .... .... ....